


AG & SG SIDDHARTHA
DEGREE COLLEGE,
VUYYURU
If between friends
and partners
we were geese...
Ah!


A.G. & S.G.Siddhartha Degree College
Vuyyuru - 521165
WOMEN'S EMPOWERMENT
&
ANTI SEXUAL HARASSMENT CELL
STOP SEXUAL
HARASSMENT
IN ASSOCIATION WITH
Quality Assurance Cell




Lokal App
MADE IN INDIA
Download now from Google Play
One-stop solution for all your local needs.

ఉయ్యూరు ఎ. జి అండ్ ఎస్. జి సిద్ధార్థ డిగ్రీ కళాశాల ఉమెన్స్ ఎంపవర్మెంట్ & యాంటి సెక్సువల్ హెరాస్మెంట్ సెల్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా మహిళా స్ఫూర్తి & ఫెలోషిప్ సొసైటీ ప్రెసిడెంట్ పడమటి భువనేశ్వరి దేవి మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి ఓత్తిళ్లకు లోనుకకుండా ఉండాలని, తల్లితండ్రులకు ఏ విషయమైన వివరంగా చెప్పాలని, తల్లితండ్రుల దగ్గర, స్నేహితుల దగ్గర ఏ విషయం దాయకూడదని వివరించారు. ఉదాహరణకు విజయవాడ లో జరిగిన ఒక పాప ఆత్మహత్య చేసుకోవటానికి కారణమైన లైంగిక దాడులు గురించి వివరిస్తూ వాటిని ఎలా ఎదుర్కోవాలి, ఏమి చెయ్యాలో వివరించారు. ఆ విషయం ఎవరికీ చెప్పకుండా తనలో తాను భాధపడుతూ నరకయాతన అనుభవించి ఉత్తరం రాసి ఆత్మహత్య చేసుకుంది. ఇలాంటివి ఇక జరగకుండా ఉండాలని ఏ పరిస్థితైనా ఎదుర్కోవాలని వివరించారు.

అదే విధంగా ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ డిస్ట్రిక్ ప్రెసిడెంట్ వేణుకుమారి మరియు పొలిటికల్ సైన్స్ లెక్చరర్ సంధ్యారాణి మాట్లాడుతూ దిశా యాప్ గురించి, ఏ విషయమైనా ఆడపిల్లలు తల్లితండ్రులు దగ్గర చెప్పకపోవడం తప్పని, తల్లితండ్రులు కూడా పిల్లలతో కొంత సమయం కేటాయించాలని వివరించారు. ఆడపిల్లలు చిన్నపిల్లలుగా వున్నప్పుడే తమ పిల్లలకు మహిళా చట్టాలను గురించి వివరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు. ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ ఎమ్. పి. డి పరిమళ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

Nataraju
03 ఫిబ్ర
248 వీక్షించారు

# సానుకూల దృక్పథం అలవర్చుకోవాలి

ఉయ్యూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఏదైనా సమస్య ఎదురైతే మనసులో ఉంచుకొని ఒత్తిడికి గురుకాకుండా తల్లిదండ్రులు, స్నేహితులకు తెలియజేయాలని, సానుకూల దృక్పథం అవర్చుకోవాలని మహిళా స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు పడమట భవనేశ్వరి అన్నారు. గురువారం ఏజీ ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల మహిళా సాధికారత ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ఆలిండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు బి.వేణుకుమారి, అధ్యాపకురాలు సంధ్యారాణి మాట్లాడుతూ దిశ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉమెన్ ఎంపవర్‌మెంట్ కన్వీనర్ ఎంపీడీ పరిమిళ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న భువనేశ్వరి, చిత్రంలో వేణుకుమారి, సంధ్యారాణి